# ఋణానుబంధం

-ఎమ్.హేమలత



"అమ్మయ్య! ప్రమీలా వచ్చావా! నీకోసమే వెయిట్ చేస్తున్నాను. నాల్గురోజుల క్రితమే చెప్పానుగా! ఈ రోజే దివ్య బర్త్‌డే! ఇంటికి వెళ్తూ, కేక్ కూడా తీసికెళ్ళాలి. 'వద్దే' అంటే వినకుండా తన ఫ్రెండ్స్ అందర్నీ పిలిచింది. మావారు - తెల్సుకదా- చిదానంద స్వరూపులు! 'అమ్మాయి ముచ్చట పడ్తూందిగా' అని అన్నీ ఓ.కే చేసేస్తారు. కానీ, చిన్న మెత్తు పని ముట్టుకోరు"

విజయ వాగ్దాటికి అడ్డుకట్ట వేస్తూ, ప్రమీల [illegible]

యూనిఫాంలో బయటికి వచ్చిన ప్రమీల, విజయ ఇంకా అక్కడే ఉండటం చూసి విస్తుపోయింది.

"అన్నట్లు ప్రమీలా, చెప్పడం మరిచాను. ఈ ఉదయం స్పెషల్ రూం టూ-వన్-ఫోర్‌లో, ఓ కొత్త పేషంట్ అడ్మిట్ అయ్యాడు. బీ.పీ చాలా హైగా వుంది. జాగ్రత్తగా వాచ్ చేయాలి."

"నేనవన్నీ చూసుకుంటాలే విజయా! ఆ పేషంట్ కేస్ షీట్ కౌసల్య దగ్గరుందిగా. మర్చాను దివ్యకి బెస్ట్ విషెస్ చెప్పు. నువ్వెళ్ళు..."

విజయకి వీడ్కోలు చెప్పి కొలీగ్స్ కూచున్న చోటుకి నడిచింది ప్రమీల.

విజయ రిఫర్ చేసిన పేషంట్ కేస్ షీట్ పైకి లాగి చదవటం మొదలెట్టింది ప్రమీల. పేషంట్ నాల్గురోజుల క్రితం విపరీతమైన తలనొప్పి, వాంతులతో వచ్చి అడ్మిట్ అయ్యాడు. అబ్జర్వేషన్ కోసం ఐ.సి.యు.లో వుంచిన ఆయన్ని ఆ ఉదయమే స్పెషల్ రూంకి షిఫ్ట్ చేశారు. ఆయన కండిషన్ మానిటర్ చేసేందుకు వారం - పదిరోజులు హాస్పిటల్లో వుండమన్నారు డాక్టర్లు.

పేషంట్ పేరు చదివి ప్రమీల ఉలిక్కిపడింది. ముక్కామల ఉదయ్ భాస్కర్ - వయస్సు 50 సంవత్సరాలు, ఓ మల్టీనేషనల్ కంపెనీలో ఎం.డీగా ఉద్యోగం.

"ప్రమీలా! ఆర్ యూ రెడీ! రౌండ్స్‌కి వెళ్దామా?" అంటూ బీ.పీ. అపరేటస్ సరంజామాతో వచ్చింది కౌసల్య.

కేస్‌షీట్‌ని తీసికుని, యాంత్రికంగా కౌసల్య వెనుక నడవసాగింది ప్రమీల.

'ఎప్పటి భాస్కర్...మళ్ళీ ఇప్పుడిలా...' ప్రమీల మనస్సు పనిచేయడంలేదు. ఒక్కమారు తల విదుల్చుకుంది. 'భాస్కర్ ఇప్పుడిక్కడ పేషంట్ అంతే ఎందుకీ అనవసరపు ఆలోచనలు...'

"ప్రమీలా! కొత్త పేషంట్ బీ.పీ. నువ్ చెక్

[illegible] నేను పక్క రూం పేషంట్‌కి డ్రెస్సింగ్ చేసి వస్తాను." టూ.వన్.ఫోర్ రూం దగ్గర ప్రమీల ఆగిపోగా, ముందుకు సాగింది కౌసల్య.

ఒక్క నిమిషం అలా గది బయట నిలబడి నెమ్మదిగా డోర్ మీద నాక్ చేసి, తలుపుతోసుకుని లోనికి ప్రవేశించింది ప్రమీల.

"ఎస్... సిస్టర్.." అంటూ ఇటు తిరిగిన భాస్కర్ నర్స్ వేషంలో వున్న ప్రమీలని చూసి ఆశ్చర్యపోయాడు. వెంటనే తేరుకుని - "ప్రమీలా..! నువ్వా...!" అంటూ పల్కరించాడు.

"సర్! మీ బీ.పీ. చెక్ చెయ్యాలి. ఒక్క మారలా బెడ్‌మీద పడుకోండి" అంది ప్రమీల, సీరియస్‌గా.

ఏమనుకున్నాడో ఏమో భాస్కర్ బెడ్‌మీద పడుకుని, ప్రమీల కేసి కళ్ళప్పగించి చూడసాగాడు.

బి.పీ. చెక్ చేసి, స్టెత్ అతన్ని పరీక్షించి, పల్స్‌రేట్ కూడా కేస్‌షీట్‌మీద నోట్ చేసి, "ఈ టాబ్లెట్స్ డిన్నరు ముందూ - ఇవి తర్వాతా" అంటూ నాల్గు మాత్రల్ని పడకమీద పెట్టి - "మీతో ఉండవల్సిన అటెండంట్ ఎక్కడ?" అంది, ప్రమీల.

"సురేఖ గురించేనా? తనింకా రాలేదు. వాళ్ళ అన్నయ్యా, వదినా స్టేట్స్ నుండి వస్తున్నారంటూ ఎయిర్‌పోర్ట్‌కి వెళ్ళింది. అది సరే... ప్రమీలా! నువ్విలా ఇక్కడ...?"

"చూడండి! రోగులు సిస్టర్స్‌ని పేరు పెట్టి పిలవకూడదని మీకు తెలీదా? నన్ను సింపుల్‌గా సిస్టర్ అనండి చాలు" నిర్లిప్తంగా, భాస్కర్ కేసి చూసి, తన డ్యూటీ అయిపోయిందన్నట్లు, ఠీవిగా రూం బయటికి నడిచింది ప్రమీల.

నర్సస్ స్టాఫ్ రూంలోకి వచ్చిన ప్రమీల - టేబిల్ మీద తలవాల్చి అలా అచేతనంగా కూచుండిపోయింది. ఇక, ఈ జన్మలో తారసపడడనుకున్న భాస్కర్ ఉన్నట్లుండి ప్రత్యక్షమవడంతో ఏదో చెప్పజాలని ఉద్వేగానికి గురయింది.

"సిస్టర్! ఐ.సి.యు.కి ఫోన్ చేసుకోవచ్చా, ప్లీజ్!" అంటూ టూ-వన్-జీరో అటెండంట్ రిక్వెస్ట్ చేయడంతో ఆవిడ దగ్గరకు ఫోన్ జరిపింది ప్రమీల.

రాత్రి డ్యూటీ పూర్తి చేసుకుని స్టాఫ్ రూంలో పడుకుందే కానీ, ఎంతకీ నిద్రపట్టడంలేదు ప్రమిలకి, తీరా కునుకు పట్టే సమయానికి "ప్రమీలా! ప్రమీలా!" అంటూ గట్టిగా కుదిపి లేపింది కౌసల్య.

"సారీ ప్రమీలా! నీ నిద్ర చెడగొట్టాను. టూ-వన్-ఫోర్ పేషంట్ బాధతో మెలికలు తిరిగిపోతున్నాడు. నువ్వు కాసేపు ఆయన దగ్గర వుంటావా! నేనెళ్ళి డ్యూటీ డాక్టర్ని పిల్చుకొస్తాను!" అంటూ, కౌసల్య వేగంగా వెళ్ళిపోయింది.

ఉదయ్ భాస్కర్ రూంకేసి దాదాపు పరుగు తీసింది ప్రమీల.

"వచ్చావా ప్రమీలా! సారీ నిన్ను సిస్టర్ అని పిలవాలి కదూ! నా కళ్ళు బైర్లు కమ్ముతున్నాయ్! తల బద్దలైపోతూంది. ముందెప్పుడూ ఇలా అవలేదు. నేనిక బతకను. నిజం నేనిక బతకను...." అంటూ ప్రమీల చేతుల్ని గట్టిగా పట్టుకున్నాడు భాస్కర్.

"మీరలా కంగారు పడకండి. ఇదిగోండి - ఈ మాత్రని నాలుక్కింద పెట్టుకోండి. పెయిన్ తగ్గిపోతుంది. అయినా, మీ దగ్గర రాత్రిళ్ళు ఓ అటెండంట్ తప్పకుండా వుండాలి. మిమ్మల్ని ఇలా ఒంటిరిగా..." భాస్కర్ని అనునయిస్తూ అంది, ప్రమీల.

"జీవితాంతం తోడుండవల్సిన వాళ్ళని, కళ్ళు పొరలు గమ్మి ఏనాడో దూరం చేసికున్నాను. ఇప్పుడు నాకెవ్వరూ లేరని బాధపడడమెందుకు!?"

భాస్కర్ ఆవేశం ప్రమీలకి అర్ధమయింది. బెడ్ పక్కనే నిలబడి వీపు నిమురుతూ సముదాయిస్తూంది, ప్రమీల. ఇంతలో డ్యూటీ డాక్టర్, ఆయన వెనకే స్ట్రెచర్ రావడం, భాస్కర్ని ఐ.సి.యూకి తరలించడం నిమిషాల మీద జరిగిపోయింది.

స్ట్రెచర్‌ని దాటుకుంటూ వచ్చిన సురేఖ, "అదేంటి! ఆయన్ని మళ్ళీ ఎక్కడికి తీసుకెళ్తున్నారు?"అంది, ఆదుర్దాగా. మళ్ళీ వెంటనే ఆశ్చర్యంగా, "అరే! నువ్వు ప్రమీలవి కదూ! ఏమయింది భాస్కర్కి? నువ్వు ఇక్కడున్నావేంటి - ఈ అవతారంలో?" అంటూ, ప్రమీలకేసి కోపంగా చూస్తూ ప్రశ్నల వర్షం కురిపించింది.


"మీ ప్రశ్నలకు జవాబు చెప్పేముందు - నా ప్రశ్నకు జవాబివ్వండి! ఇంత సీరియస్‌గా వున్న ఈ పేషంట్ వద్ద అటెండెంట్ కంపల్సరీ అన్న విషయం మీకు తెలీదా?" కటువుగా అంది, ప్రమీల.

"సారీ, అన్నయ్యా వాళ్ళని హోటల్లో డ్రాప్ చేసి, డిన్నర్ చేసి వచ్చేటప్పటికి కాస్త లేటయింది. అయినా, నేను వెళ్ళేటప్పుడు ఆయన బాగానే వున్నారే!"

తన వేపు చూస్తున్న సురేఖ కేసి మౌనంగా ఓ చూపు పడేసి, ముందుకు నడిచింది ప్రమీల.

"ప్రమీలా! ఆయనకేమైందంటే చెప్పవేం?" అంటూ వెనకనే నడుస్తూ కాస్తకోపంగా అడిగింది, సురేఖ.

"చూడండి - నేనిక్కడ ప్రమీలను కాను, ఓ నర్స్‌ని, ముందు మీరావిషయం గ్రహించండి. ఇక, ఆయన పరిస్థితి అంటారా - అది - డాక్టర్ని అడిగి తెల్సుకోండి" హుందాగా వెళ్ళిపోతున్న ప్రమీలని గుడ్లప్పగించి చూడసాగింది సురేఖ.



* * *

తాళంతీసి, అపార్ట్‌మెంటు లోపలికి వచ్చిన ప్రమీలకి, ఎక్కడలేని నీరసం ముంచుకొచ్చింది. బ్యాగ్ సోఫామీద గిరాటువేసి సరాసరి బెడ్‌రూంలోకి వెళ్ళి పక్కమీద ఒరిగిపోయింది.

తన జీవితం నుండి పదిహేను సంవత్సరాల క్రితం దూరమైన భాస్కర్ని మళ్ళీ చూడడం చిత్రాతి చిత్రంగా ఉంది. ఆస్ట్రేలియాకు మైగ్రేట్ అయిన పెద్దమనిషి ఆకాశం నుండి ఊడిపడ్డట్టు - ఇక్కడికి ఎలా వచ్చాడు...!? కలత బారిన మనస్సును, అతలాకుతలమవుతున్న ఆలోచనలను అదుపులోకి తెచ్చుకొనేందుకు ప్రయత్నిస్తోంది ప్రమీల.

ఆటోమాటిక్ డోర్ తాళం, బయట నుండి తీస్తున్న చప్పుడికి లేచి, బెడ్‌రూంలోంచి హాల్లోకి

వచ్చింది ప్రమీల.

"హాయ్ మమ్మీ! మా కాలేజ్ జూనియర్ స్టూడెంట్స్ బంద్ చేస్తున్నారీరోజు. ర్యాగింగ్ గురించిన గొడవలు! ఏం! అలాగున్నావ్! ఆర్‌యూ ఓ.కే మమ్మీ!" అంటూ. ప్రమీల కేసి చూశాడు వంశీ.

"ఏమయిందీ వంశీ నాకు! నేను బాగానే వున్నాను. కాకుంటే ఈ ఉదయం మా హాస్పిటల్లో మీ డాడీని ఓ పేషంట్‌గా చూడ్డంతో కొంచెం షాక్ అయ్యాను..."

"వ్వాట్! డాడీ- ఎవరు మమ్మీ! ఆ ఉదయభాస్కరేనా?" హేళనగా అంటున్న కొడుకు నోరు గబుక్కున మూసింది ప్రమీల, 'తప్పు' అన్నట్లు ముఖం అడ్డంగా తిప్పుతూ.

"మీ బ్రతుకులు మీరు బ్రతకండీ అంటూ - నిన్నూ నన్నూ అర్ధాంతరంగా వదిలేసి వెళ్ళిపోయిన ఆ పెద్దమనిషి మీద, భార్యగా నీకు కాస్త జాలీ, ప్రేమా ఉందేమో కానీ, నాకు మాత్రం రవ్వంతకూడా..."

"ఓ.కే. ఓ.కే... నువ్వలా ఎగ్జైట్ అవకు. ఎంతైనా అతడు నీ కన్న తండ్రి అన్న విషయం కాదనలేము కదా, వంశీ!"

"కనడం వరకే నా బాధ్యత అన్నట్లు - కని పారేసి తన దారి తను చూసుకున్న వాణ్ణి నా కన్న తండ్రిగా మనస్సు ఒప్పుకోవడంలేదు"

"వంశీ! ఇక ఆపుతావా? అయినా ఇప్పుడవన్నీ ఎందుకురా! కాలేజీకి సెలవిచ్చారన్నావు, భోంచేసి సబ్జెక్ట్స్ రివైజ్ చేసుకోవచ్చు కదా!" అంటూ లోపలికి వెళ్ళిపోయింది ప్రమీల.

మర్చిపోదామన్నా గతం ప్రమీల కళ్ళ ముందు కదలాడసాగింది.

* * *

మామూలు మధ్య తరగతి కుటుంబంలో పుట్టిన ప్రమీల. నలుగురు అక్కచెల్లెండ్లలో మూడవది. ఇంటర్‌లో వుండగా పక్కింటి ఉదయభాస్కర్‌తో పరిచయం అయింది. అతను యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో పోస్టు గ్రాడుయేషన్ చేస్తున్న సమయమది. ప్రమీలా - భాస్కరులు ప్రేమలో పడ్డారు. ప్రమీలను పెళ్ళాడుతానంటూ ముందుకు వచ్చిన భాస్కర్‌ని చూసి, ప్రమీల తల్లిదండ్రులు భయపడ్డారు. కారణం భాస్కర్ తల్లిదండ్రులు భాగ్యవంతులవడం, ప్రమీలను వారు తమ కోడలుగా అంగీకరించకపోవడం. తన తల్లిదండ్రులను కూడా కాదని ప్రమీలని పెళ్ళి చేసుకున్నాడు భాస్కర్.

పదిహేడేండ్లు నిండని ప్రమీలకిదంతా స్వప్నంలాగా ఉంది. కలల్లో తేలిపోయే ఆ వయస్సులో, తానో రాజకుమారినన్న భ్రమలో, భాస్కర్ వెంబడి అతని జీవితంలోకి నడిచింది.




ఒక చోట 'ఉగాది కవిసమ్మేళనం' జరుగుతుంటే, వెళ్ళి లోపల కూర్చున్నాడు కుర్మారావు.

ఒక యువకవి లేచి తన కవిత చదవడం ప్రారంభించాడు.

"నేడు ఉగాది, ఒక కొత్త ఏడాది, మనం తినాలి పచ్చడి, అదే వేపువ్వు పచ్చడి...."

అతని కవిత భరించలేని కూర్మారావు లేచి, 'నేను శ్రోతని, కడు రోతని' అంటూ చక్కా పారిపోయాడు. - కె. ఎన్నార్ నమ్మి

అతనితో సమైక్యమయింది.

పదేళ్ళ వైవాహిక జీవితంలో ఎన్నో ఎనలేని మార్పులు! చిన్నారి వంశీకి జన్మనిచ్చి తల్లి అయింది. ఓ ఫార్మాటికల్ కంపెనీలో జూనియర్ ఆఫీసర్ క్యాడర్‌లో అడుగుపెట్టిన ఉదయభాస్కర్, అంచలంచలుగా ఎదిగి ఆ కంపెనీ డైరెక్టర్లలో ఒకడయ్యాడు. తను పన్జేస్తున్న ఆ కంపెనీ అధినేతలు, ఆస్ట్రేలియాలో బ్రాంచ్ ఓపెన్ చేయడానికి భాస్కరును ఆస్ట్రేలియా పంపారు.

కొంచెం సెటిల్ అయ్యాక ప్రమీలని, వంశీని ఆస్ట్రేలియా తీసుకెళ్తానన్న భాస్కర్, కొద్ది నెలలయ్యాక మాట మార్చి, నేనిక్కడ రేండేళ్ళు మాత్రమే వుండాల్సిరావచ్చు - ఈ లోపల నిన్నూ వంశీని అటూ ఇటూ తిప్పడం - బాబు వంశీ చదువు పాడవడం ఎందుకు - అంటూ ప్రమీల వంశీల ఆస్ట్రేలియా ప్రయాణానికి అడ్డు పుల్లలు వేశాడు.


మొదటి సంవత్సరం చురుగ్గా హుషారుగానే సాగింది ప్రమీల జీవితం. రాను రానూ భాస్కర్ పంపే డబ్బు కృష్ణపక్ష చంద్రుడిలా తరిగిపోవడం ప్రారంభమయింది. ఉత్తరాలు- నెలకొకటి వచ్చినా చాలా క్లుప్తంగా వుండేవి. ప్రమీల మొదట్లో ఏమీ అనుమానించలేదు. పని వత్తిడి కారణం కావచ్చునని సమర్థించుకుంది. కొంత కాలానికి ఆ ఉత్తరాలు కూడా నెలనుండి రెండు నెలలకు. మూడు నెలలకు ఒకటి చొప్పున రాసాగాయి. మరి మరి కొంత కాలానికి రావల్సిన డబ్బేకాదు - ఉత్తరాలు కూడా ఆగిపోయాయి. భాస్కర్ ప్రవర్తన వివరిస్తూ అత్త మామలకు జాబు రాసింది. మీ పెళ్ళితో మాకూ వాడికీ సంబంధాలు తెగిపోయాయంటూ జవాబు వచ్చింది. వాళ్ళ నుంచి, ఆస్ట్రేలియా వెళ్ళే ముందు భాస్కర్ పనిచేసిన కంపెనీ సి.యు.ఓ ను కల్సి మాట్లాడింది.

"అరే! అదేం టమ్మా! మీకు తెలీదా, భాస్కర్ ప్రస్తుతం మా కంపెనీలో లేడు. రిజైన్ చేసి వేరే కంపెనీలో చేరి పోయాడు" అంటూ జవాబిచ్చాడు అతడు. "ఆ కంపెనీ పేరైనా చెప్పండి కనీసం" అని ప్రమీల అడగ్గా, వాకబు చేసి, సమాచారాన్ని అందించాడు ఆ సి.యు.ఓ.

ఇంతకీ తేలిన విషయమేమిటంటే - ఆ కంపెనీ కొటేశ్వరరావ్ అని, భాస్కర్‌వాళ్ళ దూరపు బంధువుదే. ఆస్ట్రేలియాకి ఫోన్ చేస్తే తెలిసిన విషయం భాస్కర్ అక్కడే సెటిల్ అయ్యేందుకు మైగ్రేషన్‌కి అప్లై చేసుకున్నాడని. ఈ విషయం తెలిసిన ప్రమీల తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. కుమిలిపోతున్న కూతుర్ని, అమ్మ ఎందుకు ఏడుస్తోందో అర్థంకాని వంశీని చూసి అల్లాడిపోయారు. వాళ్ళని, వీళ్ళని వాకబు చేసాక తేలిన సమాచారం ప్రకారం- అప్పటికే సెటిల్ అయిన భాస్కర్, కోటేశ్వరరావు కంపెనీలో చేరడమే కాక, వారి అమ్మాయి సురేఖని పెళ్ళి కూడా చేసుకోడానికి నిర్ణయించుకున్నాడని.

జరుగుతున్న దేవిటో అర్థం చేసుకునేలోగా - భాస్కర్ దగ్గరనుండి లెటర్ వచ్చింది ప్రమీలకి, ప్రమీల వుంటున్న ఫ్లాట్‌ని ఆమె పేర రాస్తూ, బ్యాంకులో వున్న డబ్బు వంశీ పేర ట్రాన్స్‌ఫర్ చేసి, డైవోర్స్ పేపర్సు కూడా పంపాడు.

భాస్కర్‌పై కేసు వేసి అతన్ని ఇండియా రప్పించి గుణపాఠం చెప్పాలని ప్రమీల అక్కలూ, బావలూ ప్రోత్సహించారు ప్రమీలని. భాస్కర్ హృదయంలో స్థానం కోల్పోయిన ప్రమీల అతనితో తెగతెంపులు చేసుకోవడమే మంచిదన్న నిర్ణయానికి వచ్చి, డైవోర్స్‌కి సమ్మతించి, పేపర్స్ భాస్కర్కి పంపింది. తల్లి తండ్రుల అండదండల్లో జీవితాంతం బ్రతకడం ఇష్టంలేని ప్రమీల, నర్స్ ట్రయినింగ్ పూర్తి చేసి, సిటీ హాస్పిటల్లో సిస్టర్‌గా చేరిపోయింది. తల్లి కడగండ్లను కళ్ళారా చూసిన ఎనిమిదేళ్ల వంశీ తండ్రంటే తగని ద్వేషం పెంచుకున్నాడు. వయసుకు మించిన అనుభవం ప్రోపుచేసుకున్న వంశీ, తల్లి సుశిక్షణలో పెరిగి తెలివిగల విద్యార్థిగా రూపొందాడు. ర్యాంక్ విద్యార్థి అయిన వంశీ, ఇంజనీరింగ్ పూర్తి చేసి, ఎం.టెక్‌లో సీటు సంపాదించుకున్నాడు, అలవోకగా అంత



## కావలసింది డబ్బే

ఐశ్వర్యారాయ్‌కి సినిమాలకి డిమాండ్ తగ్గిన నేపథ్యంలో తన దృష్టిని పూర్తిగా 'స్టేజిషోల'మీదనే కాన్‌సంట్రేట్ చేస్తోంది. ఒక్కో స్టేజ్ షో ప్రదర్శనకి పేకేజ్ సిస్టమ్ మీద కోటి నుండి కోటిన్నర వరకు వసూళ్ళు చేస్తోందట. అది కూడా డబ్బంతా ముందుగా ముడుపు కడితేనే సుమా!

*సినిమాలైతేనేం. స్టేజ్ షోలైతేనేం. కావలసింది డబ్బు. (ఏరాయైనా ఒకటే...!)*

ప్రమీల హాస్పిటల్లో అడుగిడగానే ఎదురొచ్చింది, కౌసల్య.

"ప్రమీలా! నిన్నటి ఆ పేషంట్‌కి ఇవాళ మళ్ళీ సివియర్ పెరాలటిక్ ఎటాక్ వచ్చింది. ఐ.సి.యుకి తీసికెళ్ళారు."

సివిల్ డ్రస్ మార్చుకుని, నర్స్ అవతారంలోకి దూరిన ప్రమీల ఐ.సి.యుకేసి నడిచింది - తన డ్యూటీ ఆ రోజు అక్కడే కాబట్టి.

రకరకాల ట్యూబులతో, ఆక్సిజన్ మాస్క్‌లో, అచేతనంగా పడి ఉన్నాడు బెడ్‌మీద ఉదయభాస్కర్. అతన్నలా చూసిన ప్రమీలకి బాధనిపించింది. అతన్ని నెమ్మదిగా సమీపించి, ముంజేతికి అమర్చిన ఐ.వీ లైను సరిగ్గా ఉందో లేదో పరిశీలిస్తూ, అతని ముఖంలోకి చూసింది. ఆ క్షణం హటాత్తుగా కళ్ళు తెరచిన భాస్కర్, ప్రమీలని చూసి ఖిన్నవదనుడయ్యాడు.

ఏదో చెప్పాలని ప్రయత్నిస్తూ, చెప్పలేక కన్నీళ్ళ వర్షం కురిపిస్తున్న భాస్కర్ని జాలిగా చూసింది ప్రమీల. పాపం - భాస్కర్ని, కాలూ చేయే కాదు మాట కూడా పడిపోయినట్లు గ్రహించింది ప్రమీల.

అంతే - ఓ నెల రోజుల పాటు భాస్కర్ ఆ ఆసుపత్రిలో ఉండిపోయాడు. ప్రత్యేక వైద్య నిపుణులు, ఫిజియోథెరపిస్టులు అందించిన చికిత్స ఫలితంగా, భాస్కర్కి కొంత స్వస్థత చేకూరింది. ఇప్పుడు కొద్ది కొద్దిగా కాలూ చేయీ కదపడం, ముద్ద ముద్దగానైనా మాట్లాడటం చేయగల్గుతున్నాడు. ఇక హాస్పిటల్లో ఉంచి చేయగల్గింది ఏమీ లేదు కనుక- ఇంటికి వెళ్ళి విశ్రాంతి తీసుకుంటూ, మందులు కంటిన్యూ చేయమని సలహాఇస్తూ, డిస్చార్జ్ చేశారు, భాస్కరాన్ని.

ఇంటికి వెళ్తున్న భాస్కర్ డాక్టర్లకి, నర్సులకి కృతజ్ఞతలు చెప్పి సెలవు తీసుకుంటూ, ప్రమీలకేసి ఆర్ద్రంగా చూస్తూ, "సిస్టర్! ఈ అభాగ్యుణ్ణి చూడాలని ఎప్పుడయినా అనిపిస్తే..." అన్నట్టు తన అడ్రసున్న విజిటింగ్ కార్డ్ ప్రమీల చేతిలో పెట్టి తలూపుతూ, వీల్ చేర్ అబ్బాయికేసి చూసి 'పద' అన్నట్టు సంజ్ఞ చేశాడు.

ఇంటికి వచ్చిన ప్రమీల, భాస్కర్ డిస్చార్జ్ విషయం, అతని ఆరోగ్య పరిస్థితి యదాలాపంగా చెప్పజూసింది కొడుకుతో. కానీ, వంశీ అవేవి తనకు పట్టనట్లు ఉండిపోయాడు.

వంశీ కాలేజీ, ఎగ్జామ్స్ గొడవలు- ప్రమీల తన హాస్పిటల్ డ్యూటీ ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ క్యాంప్ వీటిల్లో పడి భాస్కర్ని గురించిన ఆలోచనలు వెనక్కి వెళ్ళిపోయాయ్.

ఓరోజు ప్రమీల హాస్పిటల్లో వుండగా, భాస్కర్ నుండి ఫోన్ వచ్చిందంటూ కౌసల్య చెప్పగా ఫోన్ దగ్గరికి వెళ్ళింది ప్రమీల.

అప్పటికి భాస్కర్ డిస్చార్జ్ అయి ఇంటికి వెళ్ళి రెండు నెలలు అయింది. బహుశా పూర్తిగా కాకపోయినా, చాల వరకు కోలుకుని ఉంటాడు భాస్కర్ అని అనుకుంటూ రిసీవర్ అందుకుని హలో అంది ప్రమీల.

అవతి వైపు నుండి భాస్కర్ మాటలు ఇంకా ముద్ద ముద్దగా వినిపిస్తున్నాయి.

"ప్రమీలా నన్ను క్షమించు. నిన్ను ప్రమీలా అని సంభోదిస్తాను. సిస్టర్ అని పిలవలేను. నేనిప్పుడు ఓ పేషంట్‌గా నీతో మాట్లాడటంలేదు. నాకు ఏ క్షణాన్నైనా మళ్ళీ ఎటాక్ రావచ్చు. ఒక్కమారు నువ్విక్కడికి రాగలవా! ప్లీజ్! నా పరిస్థితి ఏం బాగోలేదు... వస్తావు కదూ?" మాట్లాడుతూ ఏడవడం మొదలు పెట్టాడు భాస్కర్.


"అలాగే! ఇప్పుడే బయలు దేరుతున్నాను. మీరు కంగారు పడకండి..." అంటూ ఫోన్ కట్ చేసి, గబగబా రూంకొచ్చి, డ్రస్ మార్చుకోకుండా కౌసల్యతో చెప్పి, బయటపడింది ప్రమీల.

భాస్కర్ ఇచ్చిన విజిటింగ్‌కార్డ్ హ్యాండ్ బ్యాగ్‌లోంచి తీసి చూసుకుని ఆటోని కేకేసి బంజారాహిల్స్‌కి పోనిమ్మంది.

రోడ్ నెంబర్ వన్‌లో ఉన్న ఆ బంగళా ముందు ఆటోని ఆపి [illegible] బెల్ నొక్కింది. [illegible] నెమ్మదిగా తలుపు నెట్టిన ప్రమీల, తలుపు దగ్గరే వెల్లికిల్లా పడివున్న భాస్కర్ని చూసి నిశ్చేష్టురాలయింది. చేతిలో సెల్, అటు ప్రక్కగా ఓ బ్రవున్ కవర్, కవర్‌మీద పెద్ద పెద్ద అక్షరాలతో - చిరంజీవి వంశీకి అంటూ రాయబడి వుంది. ప్రమీలలోని నర్స్ వెంటనే పనిచేసింది. హాస్పిటల్‌కి ఫోన్ చేసి, అంబులెన్స్‌ని పంపమని కోరింది. భాస్కర్ పల్స్ చూసింది. ఇప్పుడో ఇంకాస్సేపటికో ఆగిపోయేటట్లుంది అతని హార్ట్ బీట్, ఆదుర్దాగా అటూ ఇటూ చూసిన ప్రమీలకి అక్కడెవ్వరూ లేకపోవడం మరింత ఆశ్చర్యం కల్గించింది. భాస్కర్ని సరిగ్గా పడుకోబెట్టి, దుప్పటి కప్పుతుండగా, తెరచిఉన్న తలుపులోంచి భాస్కర్ పనివాడు కాబోలు లోపలికి వచ్చి దిగ్భ్రమ చెంది, "ఏమయిందమ్మా, అయ్యగార్కి...?!" అంటూ ప్రమీలని సమీపించాడు.

"అయ్యగార్ని ఒక్కణ్ణే వదిలి ఎక్కడికెళ్ళావ్?" కోపంగా అంది ప్రమీల.

"నన్ను అయ్యగారే పంపారమ్మా - కూల్




## అనుభవం

రాశి ఇటీవల నటించిన 'నాగప్రతిష్ఠ' చిత్రంలో చాలా రిస్క్ చేసిందనిపించింది. ఆ అనుభవాల్ని గురించి చెబుతూ... "నాగు పాముతో చేసిన ఫీట్స్ అన్నీ చాలా థ్రిల్లింగా అనిపించాయి థియేటర్లో ప్రేక్షకుల మధ్య కూర్చుని చూసినప్పుడు. అలాగే త్రినేత్రం చిత్రంలో కూడా భక్తి పారవశ్యంతో నటించే సన్నివేశాలు చాలా వున్నాయి.

నా జీవితంలో ఇంత వరకు భక్తి మీద ఓ అవగాహన లేదు. ఇపుడిపుడే భక్తి, దేవుడు, మహిమలు వున్నాయని అనుభవం వలన తెలిసింది" అంటోంది రాశి.

*(అయితే ప్రేమ కథలకు ఫుల్‌స్టాపా?)*



## ఛేంజ్

చిరంజీవి గెటప్ మారిస్తే అదృష్టం మారుతుందేమో అన్న అనుమానం బావ అల్లు అరవింద్‌కి వచ్చినట్లుంది. అంజనా ప్రొడక్షన్స్ బ్యానర్‌లో గెటప్ మార్చి ట్రై చేస్తున్నారు. ఇక్కడ ఓ నిజం తెలుసుకోవాలి. గెటప్‌లు మార్చినా, కాస్ట్యూమ్స్ మార్చినా ప్రేక్షకులు మెచ్చుకోరు. వాళ్ళక్కావల్సింది కదిలించే కథ. కలకాలం గుర్తుండే కథ. ఆ విషయంలో పక్కాగా వుండటం అలవాటు చేసుకోవాలి అంటున్నారు మరికొంతమంది సినీ పండితులు.

*(బిగ్ బాస్ కదా! చూద్దాం!)*

డ్రింక్స్ తీసుకు రమ్మని...'' దిగాలుగా, తెచ్చిన బాటిల్స్ టేబిల్ మీద పెట్టాడు రంగా, అదే అతని పేరు. భాస్కర్ని అంబులెన్స్‌లోకి ఎక్కించాడు. రంగాని కూడా వెంట రమ్మంది ప్రమీల.

దారిలో రంగా ద్వారా, సురేఖ వీసా ఎక్స్పయిర్ అవుతుందంటూ ఓ వారం క్రితం ఆస్ట్రేలియా వెళ్ళిపోయిందనీ - సురేఖా, భాస్కర్ ఏదో విషయంలో గొడవ పడ్డారని తెల్సుకుంది.

"ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ దిగులుగా సమయానికి భోజనం కూడా చేయడంలేదమ్మా, అయ్యగారు!" అన్నాడు రంగా మాటల మధ్యలో.

అంబులెన్స్ హాస్పిటల్ చేరుకోవడం, భాస్కర్ని ఎమర్జెన్సీ వార్డ్‌కిచేర్చడం, అక్కడి డాక్టర్లు భాస్కర్ని పరీక్షించి, అతడప్పటికే తుది శ్వాస విడిచినట్లు నిర్ధారించడం క్షణాలమీద జరిగిపోయింది. ప్రమీలకి జరుగుతున్నదేమిటో కాస్సేపు అర్థం కాలేదు. చేష్టలుడిగి భాస్కర్ విగత శరీరాన్ని చూస్తూ వుండిపోయింది ప్రమీల.

ఇదేమిటి ఇలా జరిగింది? ఇప్పుడేమిటి కర్తవ్యం? షాక్ నుండి తేరుకోకముందే - "ప్రమీలా ఏం చేద్దామిప్పుడు? ఇతని బంధువులకి తెలియజేయాలి కదా!" అంది కౌసల్య , పరిస్థితి కొంత వరకూ అర్థంచేసుకుంటూ.

"ఏమో కౌసల్యా నాకేం పాలుపోవడం లేదు. ఈయన భార్య ప్రస్తుతం ఇండియాలో లేదు. అతనికి పిల్లలు కూడా ఎవ్వరూ లేరు. బాడీని ఇంటికి చేర్చి తర్వాత ఏం చేయాలో ఆలోచిద్దాం" అంటూ వార్డ్ బయటికి నడిచింది ప్రమీల.

ఫార్మాలిటీస్ అవీ పూర్తయ్యాక, భాస్కర్ విగత శరీరాన్ని అంబులెన్స్‌లో ఇంటికి చేర్చింది ప్రమీల. బెడ్ రూంలో టేబిల్ మీదున్న డైరీని తెరిచి అందులో ఇంపార్టెంట్ టెలిఫోన్ నంబర్లు అన్న పేజీలోని నంబర్లన్నింటికీ ఫోన్ చేసి భాస్కర్ మరణవార్త నందించింది.తన మాజీ అత్తగారైన మీనాక్షమ్మగారికి కూడా ఫోన్ చేసి చెప్పింది. ఏడుస్తూనే ఇదో బయలుదేరి వస్తున్నాను - మీరెవరమ్మా ఫోన్ చేస్తున్నది...'' అని ప్రశ్నించింది మీనాక్షమ్మ, "నేను హాస్పిటల్ నర్స్‌ని...'' అంటూ ఫోన్ పెట్టేసింది ప్రమీల.

తనింటికి వెళ్ళి తర్వాత వస్తానని రంగాతో చెప్తుండగా భాస్కర్ స్నేహితులిద్దరు వచ్చారు. వారితో కాసేపు మాట్లాడి ఇంటి ముఖం పట్టింది ప్రమీల.

"అదేంటి మమ్మీ! ఇవ్వేళప్పుడు తలస్నానం చేశావ్!" ప్రాజెక్టు వర్క్ చేసుకుంటున్న వంశీ, పల్కరించాడు ప్రమీలని.

"బాబూ! మనకు మైల వచ్చింది. నువ్వు కూడా వెళ్ళి స్నానం చేసిరా!" అంది ప్రమీల.

"ఓ హో! చావు కబురు అందిందా! నీది మరీ ఛాదస్తం మమ్మీ... ఎవరో చచ్చిపోయారని ఎందుకు మమ్మీ ఈ మైలస్నానాలు?"

"ప్లీజ్ వంశీ! నన్నేమీ ప్రశ్నించకు. వెళ్ళి స్నానంచేసిరా. అయినా చనిపోయింది అచ్చం మీ నాన్నరా!" ఆఖరి మాటలు అంటున్నప్పుడు ప్రమీల కంఠం దుఃఖంతో బొంగురుపోవడం గమనించిన వంశీ, ఏమనుకున్నాడో ఏమో వెంటనే వెళ్ళిపోయాడు బాత్‌రూంలోకి.

వంశీ స్నానం చేసి వచ్చేసరికి ప్రమీల, భాస్కర్ వంశీకి రాసిన ఉత్తరాన్ని చేతిలో పట్టుకుని అలా కూచుండిపోయింది, దిగాలుగా.

"ఏమయింది మమ్మీ నీకు?'' అంటూ ప్రమీలను కుదిపిన వంశీకి లెటర్ అందించింది ప్రమీల. తననే చూస్తూ నిలబడ్డ వంశీని "లెటర్ చదువు''అన్నట్లు సైగ చేసింది. చదవడం ప్రారంభించాడు వంశీ.

"ప్రియమైన వంశీ!

నేను నీకు ప్రియమైన నాన్నను కానేమో కానీ, నువ్వు మాత్రం నాకు ప్రియమైన కొడుకువే! నాన్నా వంశీ! నేను జీవితంలో అన్నీ తప్పులే చేశాను. ఒక్కటి తప్ప. ఆచేసిన ఒప్పు ఒక్కటీ మీ అమ్మని పెండ్లాడడం. అందుకే నీ వంటి కొడుకుని పొందే [illegible] ... [illegible] జీవితంలో [illegible] ... [illegible] తెల్సా ... అనుకుంటున్నావు కదూ? ఏమో! [illegible] అర్థంలో [illegible] తండ్రి [illegible] ప్రత్యక్షమై [illegible] ఒక విధంగా చెప్పాలంటే నేను మీ అమ్మకు చేసిన అన్యాయానికి నాకు భగవంతుడు పెద్ద శిక్షవేశాడు. ఎండమావుల వెంట పరిగెత్తిన నాకు నేను కోల్పోయిందేమిటో నాకు అర్థమయ్యేలా చేశాడు. నా ఆస్తిపాస్తులన్నీ సురేఖ పేరిట ఆస్ట్రేలియాలో వున్నాయి. నా అనారోగ్యం, అసహాయత చూసి కూడా తన ఉద్యోగానికి ముప్పు అంటూ వెళ్ళిపోయింది సురేఖ. నేను ఇప్పట్లో కోలుకొని మళ్ళీ ఆస్ట్రేలియా వెళ్ళేది కల్ల అన్న విషయం తనకు తెలిసిపోయినట్లుంది. ఏంటీ సొది నాకెందుకు ఈవిషయాలన్నీ అని విసుగ్గా వుందా! దయచేసి వింటావా బాబూ! నేను ఇండియా వచ్చి మూడు నెలలయింది. ఓ ఫాక్టరీ మాదాపూర్‌లో కట్టాలంటూ సురేఖ కోరగా ఒక ఎకరా స్థలం కొన్నాను మాదాపూర్‌లో. ఆ స్థలం నా పేరున వుంది. అది మాత్రం నా ఏకైక వారసుడైన నీకు దక్కాలి. స్థలం తాలూకు దస్తావేజు కాపీ




## అర్థాలే వేరులే

నువ్వు నేను సినిమాతో సూపర్ హీరోయిన్‌గా ఎదిగిపోయిన అనిత ఒక్కసారే ఓవర్‌నైట్ తన రెమ్యూనిరేషన్‌ని పెంచేసింది.

అది యభైలక్షల రూపాయిలంటుందని వినికిడి. అయితే 'తేజ' మొదటి చిత్రంలో అంత అవకాశం ఇచ్చి రెండవ చిత్రంలో ఎందుకు అనితని మిస్ చేశాడో ఎవరికీ అర్థంకాని విషయం. 'అనిత' మాత్రం తేలిగ్గా నవ్వేస్తూ "మా ఇద్దరికీ మధ్య మంచి అండర్ స్టాండింగ్ వుంది. నోప్రాబ్లమ్'' అంటోంది.

*(ఆడువారి మాటలకు అర్థాలే వేరులే!)*



నిప్పురవ్వల స్వేచ్ఛాక్రీడ
భూమికీ ఆకాశానికి నడుమ,
రెమ్మ రెమ్మను రగిలించిన
హరిత జ్వాలతో
అడవి తలమీద
అగ్ని కిరీటాల గుల్‌మొహర్!
పిల్ల తెమ్మెరల ముద్దు మురిపెంతో
కాస్సేపు కైపెక్కి
హోరుగాలి కౌగిలింతలో
జలజలా రాలిన రిక్కలన్నీ
కొండ చరియల లోగిళ్లలో
జనపథాల పొడుగునా
క్రాంతి పతాకాలను ఎగరేస్తూ
ఆరిపోని అడవిమంటల పూలు
ఇప్పుడు తారు రోడ్ల దేహం నిండా
అంటిన ఎర్ర కుంకుమ బొట్టుగా
నడిచే పాదాలకు బొమ్మలేసి
నేలకు కర్పూర హారతిలా!!

వుంది. అది మాత్రం నా ఏకైక వారసుడైన నీక్కు దక్కాలి. స్థలం తాలూకు దస్తావేజు కాపీ ఇందువెంట జతపరుస్తున్నాను. ఒరిజినల్స్ అడ్వకేట్ సత్యనారాయణగారి వద్ద వున్నాయి. ఆయన్ని కాంటాక్ట్ చేస్తే మీ ఇంటికి వచ్చి నీక్కావలసిన లీగల్ సహాయం అందిస్తారు..."

చదవడం ఆపి - "మమ్మీ ... ఎంటీ న్యూసెన్స్!" అన్నట్లు చూశాడు వంశీ, తల్లికేసి. "పూర్తిగా చదువు..." అంది ప్రమీల కన్నీళ్ళు తుడుచుకుంటూ.

"ఇంకొక రిక్వెస్టు! బహుశా ఇది నా ఆఖరి కోరికేమో! నేనొక అనాధను నాకెవ్వరూ లేరు అన్న బాధ నన్ను పట్టి పీడుస్తూంది. నీకు జన్మనిచ్చిన తండ్రినయినా, నిన్ను ఆజ్ఞాపించలేక పోతున్నాను. కానీ అర్థిస్తున్నాను. నన్ను ఓ అనాధలాగ వెళ్ళిపోనివ్వకు. మనస్ఫూర్తిగా కాకపోయినా, నామీద జాలితోనయినా నీ చేతుల్తో నన్ను మట్టి చెయ్యి కనీసం ఓ అభాగ్యుడి కోర్కె ఇది అని భావించి, నన్ను సగౌరవంగా సాగనంపు. నీకు నావంటి తండ్రి వుండడం నీ దురదృష్టం. అయితే ప్రమీల లాంటి స్త్రీ నీకు తల్లకావడం నిజంగా నీకు అదృష్టం.

నువ్వు తండ్రిగా అంగీకరించని,
నీ కన్న తండ్రి

- ఉదయ్...భాస్కర్"

"మమ్మీ! ఏంటిది? ఆయనగారు తన శవదహనానికి ప్రతిఫలంగా హైటెక్ సిటీలో నాకా సైట్ దానం చేశారా?" కోపంగా అన్నాడు వంశీ.

"వంశీ! అలా మాట్లాడకు నీ పేర ఆయన రాసిన ఆస్తిని స్వీకరిస్తావో వొదులు కుంటావో అది నీ స్వవిషయం. కన్న కొడుగ్గా నువ్వాయనకి దహన సంస్కారం చేయడం మాత్రం నీ కర్తవ్యం. అమ్మగా నిన్ను నేను అర్థించేది కూడా ఇదే బాబూ! కాదనకు!" గంభీరంగా మొదలయిన అమ్మ కంఠం గాద్గదికమయింది. రోదిస్తున్న అమ్మని కుర్చీలో కూచోపెట్టి, అంతిమ సంస్కారం తన చేతుల మీదుగా జరిపించేందుకు అంగీకారం తెలిపాడు, వంశీ.

భాస్కర్ తల్లి మీనాక్షమ్మ, మీనాక్షమ్మ చెల్లెలు, ఆమెభర్త మరునాడు ఉదయానికి హైదరాబాద్ చేరుకోవడంతో ఆ ఇంట్లో సందడి మొదలయింది. "ఇప్పట్లో నేను రాలేను. చేయవల్సినవన్నీ కానివ్వండి" అంటూ సురేఖ ఫోన్ చేసి చెప్పడంతో, భారం వచ్చిన భాస్కర్ బంధువుల మీద పడింది. ప్రమీలని, వంశీని అక్కడ చూసిన బంధువులు మొదట్లో కొంత ఆశ్చర్యపోయినా - అదేదో చాలా సహజమైన విషయంగానే భావించారు. గౌరవప్రదంగా, సంప్రదాయ సిద్ధంగా భాస్కర్ అంతిమ సంస్కారం వంశీ చేతుల మీదుగా

జరిగింది.

మర్నాడే తండ్రి కోటేశ్వరరావు ఆస్ట్రేలియా నుండి అబ్బాయి దిన కార్యాలకి పన్నెండవరోజు హైదరాబాదు రావడం, అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తింది.

అన్నీ సవ్యంగా జరిగిపోయాయ్ అంటూ అనుకుంటున్న తరుణంలో మీనాక్షమ్మ ప్రమీలని పక్కకి పిల్చి "అమ్మా! కోడలుగా నిన్ను మేము నిరాకరించినా ఎంతో పెద్ద మనసుతో కోడలిగా బాధ్యత నెత్తిన వేసుకున్నావ్. నీకెంతో అన్యాయం చేశాడు భాస్కర్. కానీ, నీ కొడుకు చేత వాడికి కొరివి పెట్టించి నీ గొప్ప తనాన్ని చాటుకున్నావ్. చిన్నదాన్నైనా నీకు చేతులెత్తి దణ్ణం పెట్టాలి." అంది.

"పెద్దవారు మీరలా మాట్లాడకూడదు. వాడి భాధ్యత వాడు నెరవేర్చాడు. నా గొప్పతనం ఏముందిందులో...?"

" అలా అనకమ్మా.." అంటున్న మీనాక్షి దగ్గరికి వచ్చిన మీనాక్షిమ్మ చెల్లెలు సుందరమ్మ, "అమ్మా! నువ్వు చెయ్యాల్సిన తతంగం ఇంకొక్కటి మిగిలిపోయింది" అంది.

"నేను చెయ్యాల్సిందా... అదేంటి...?" అది ఆశ్చర్యంగా ప్రమీల.

"అదేనమ్మా! అనాదిగా వస్తున్న మన సంప్రదాయం. భర్త పోతే భార్య తీసి వేయవల్సిన పసుపు-కుంకుమలు. ఆ తతంగం అయితే కానీ దిన కార్యాలు పూర్తయినట్లు కాదుకదా!"

"ఎవరిండీ పసుపు కుంకాలు తీయాల్సింది! నేనా - సురేఖా..?" కోపంగా అంది ప్రమీల.

"అలా కాదమ్మా! ఎంతైనా భాస్కర్ నీ భర్త కాకపోతాడా?" అమాయకంగానే అయినా సుందరమ్మ అలా అనడం ప్రమీలకి చెప్పలేనంత ఆగ్రహం తెప్పించింది.

"ఎవరికండీ భర్త? నేనింకా అతని భార్యనా?"

"కాదామ్మా! కాకుంటే నీ కొడుకుచేత కొరివి ఎందుకు పెట్టించావ్...?" ఎప్పుడు ప్రవేశించాడో అడిగాడు కోటేశ్వరరావు.

"చూడండి! పేరు పేరునా నేను మీ అందరికీ జవాబు చెప్పదలచుకోలేదు. పదిహేను సంవత్సరాల క్రితమే నేను భౌతికంగా భర్తకు దూరమై ఓ విధంగా విధవరాలినయ్యాను. అదీ మీ మాటల్లో చెప్పాలంటే - పసుపు కుంకుమలు పుంచుకోడం తీసేయడం అన్నది నా స్వంత విషయం. ఇందులో మీ ప్రమేయం అనవసరం. మీకు సంజాయిషీలు చెప్పుకోవలసిన అవసరం అంతకన్నాలేదు" ధృఢంగా అంది ప్రమీల.

"కన్న కొడుకు అంటూ దిన కార్యాలు ఎందుకు చేయించావ్- నువ్వతడి భార్య కాకపోతే! ఆస్తి కోసమేగా?" కోపంగా అన్నాడు కోటేశ్వరరావు.

ఇప్పుడే ఇక్కడికి వచ్చి జరుగుతున్న వాగ్వివాదాన్ని విన్న వంశీ విసురుగా వచ్చాడు.

"చూడండి పెద్దమ్మా! మీకు తెలీదు. మా అమ్మని అనవసర పరుష మాట్లాడితే నేనెంత మాత్రం సహించను. చనిపోయిన భాస్కర్‌గారు - నాకు కన్న తండ్రో మరెవరో ఆ విషయాలు మీకనవసరం. నా మాతృమూర్తి ఆజ్ఞను శిరసావహించి ఉత్తర క్రియల్లో పాల్గొన్నాను. అంతే కాని ఆయన ఆస్తి కోసమో... మరోదాని కోసమో..."

"నువ్వూర్కో వంశీ! వాళ్ళతో వాదించడం దండగ. మనం చెయ్యవల్సిన పనిని మనం మనస్ఫూర్తిగా చేశాం, కోటేశ్వరరావుగారూ! నిజానికి మేమా ఆస్తిని గురించి ఆలోచించనేలేదు. ఇన్నిన్ని మాటలు మీరంటున్నారు కాబట్టి దాని విషయం పునరాలోచిస్తాం. తండ్రి-కొడుక్కి రాసిన ఆస్తి విషయం ప్రశ్నించే హక్కు మీకు లేదు. వాడది స్వీకరిస్తాడో ఏ అనాధ శరణాలయానికో, ఏ స్త్రీ సేవా సంక్షేమ నిధికో రాసి ఇస్తాడో అది వాడికి సంబంధించిన విషయం.

బాబూ వంశీ! పదనాన్నా! మన అవసరం వీళ్ళ కిక్కడలేదు" అంటూ కొడుకు చెయ్యి పట్టుకుని ముందుకు నడిచింది ప్రమీల. ❃


"ప్రియదత్త"కు "ఆటవిడుపు"కు మా ఖాతాదారులకు,

శ్రేయోభిలాషులకు ఉగాది శుభాకాంక్షలు



**చెయిన్ సింగ్స్ రెస్టారెంట్**

**పెద్ద పోస్టు ఆఫీస దగ్గర, ట్రంక్ రోడ్, కావలి**

స్వచ్ఛమైన నేతి మిఠాయిలు, స్పెషల్ ఐస్‌క్రీమ్స్,

కూల్ డ్రింక్స్, సావరీస్, కాఫీ మరియు టీ .

వివాహాది శుభ కార్యములకు ఆర్డరుపై

సకాలంలో సప్లై చేయగలము.

Phone : 50391 (S) 42310 (R)

సెల్ నెం : 98481 32828